# ఇంధన పొదుపుపై అవగాహన పెంచుకోవాలి



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న కేడీసీ అధ్యాపకులు

కేయూక్యాంపస్, డిసెంబరు 14 : ఇందన పొదుపు ఆవశ్యకతను ప్రజలందరూ తెలుసుకుని పాటించాలని హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం చెప్పారు. మంగళవారం ప్రపంచ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేడీసీ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్, కాళోజీ జంక్షన్‌ల మీదుగా కళాశాల వరకు నిర్వహించారు. దారిలోని ప్రధాన కూడళ్లలో పర్యావరణ పరిరక్షణ, ఇందన పొదుపు, సైకిల్ వాడకం, నడవడం అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, వైస్‌ప్రిన్సిపాల్ ఎస్.గణపతిరావులు ప్రారంభించారు. ర్యాలీ కేడీసీ రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి. రమేశ్ సమన్వయకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు కందాల సత్యనారాయణ, డాక్టర్ వాసం శ్రీనివాస్, డాక్టర్ రావులు మొగిలి, బి.శ్రీనివాస్, బండారి రాజు, మసూద్ అహ్మద్, ఎన్‌సీసీ సమన్వయకర్త డాక్టర్ కె.ఓంకార్, కె.శ్యాంరెడ్డితో పాటు 17 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**Cycle Rally on 14th December, 2021; Andhrajyothy, Dt 15.12.2021**

# ఇంధన పొదుపుపై సైకిల్ ర్యాలీ

విద్యారణ్యపురి: జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్స వాన్ని పురస్కరించుకొని హన్మకొండలోని కేడీసీ కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళ వారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం, వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు ప్రారంభించారు. కాగా, ఈ ర్యాలీ కేడీ సీ నుంచి పబ్లిక్ గార్డెన్ మీదుగా కాళోజీ జంక్షన్ వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ఇంధన పొదుపే భావితరాలకు శ్రీరామరక్ష అన్నారు. కెమిస్ట్రీ విభాగం అధిపతి డాక్టర్ రమేష్, అధ్యాపకులు సత్యనారాయణ, శ్రీనివాస్, మొగిళి,




సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

శ్రీనివాస్, రాజు, ఓంకార్, శ్యామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సాక్షి వరంగల్ సిటీ
Wed, 15 December 2021
https://epaper.sakshi.com/c/65383366


KAKATIYA GOVERNMENT COLLEGE, HANAMKONDA.
CONSERVE ENERGY TO PRESERVE FUTURE
NATIONAL ENERGY
SAVE
STAFF VEHICLE PARKING
Save Energy. Save Money. Save the Planet
DEPARTMENT OF CHEMISTRY


7386
400 400
NATIONAL
ENERGY
CONSERVATION DAY
CONSERVE
ENERGY